క్లుప్తంగా

అభివృద్ధిలో దేశానికే దిక్సూచి తెలంగాణ

మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి



అభివాదం చేస్తున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

షాద్‌నగర్: అభివృద్ధిలో దేశానికే తెలంగాణ దిక్సూచిలాంటిందని మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను చేపడుతున్నారన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రభుత్వం అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయండి

జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి

కేశంపేట: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం షాద్‌నగర్‌లో నిర్వహించనున్న సభకు పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వస్తున్నారని జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ౹షాద్‌నగర్‌లో నిర్వహించే సభకు మండలంలో ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని ఆమె కోరారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

సీఐ రాజశేఖర్



మాడ్గుల: ప్రజలందరూ ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని మాడ్గుల సీఐ రాజశేఖర్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ బలగాల కవాతు, పాత నేరస్తులను బైండోవర్ చేయడంతో పాటు సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రతి ఒక్క ఓటర్ స్వేచ్ఛగా ఓటేయాలన్నారు. ఎవరైనా అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. శాంతియుత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు.

ఎలికట్ట గ్రామంలో జోరుగా ప్రచారం

- వీర్లపల్లిని గెలవాలని ఆశీర్వదించిన కార్యకర్తలు
- మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు



వీర్లపల్లిశంకర్‌కు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

షాద్‌నగర్‌రూరల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లిశంకర్ గ్రామ ముఖ్య కూడలిలోని బీఆర్ అంబేడ్కర్, బాబుజగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ అభిమానులు వీర్లపల్లిపై పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు ఆయనకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ ఎన్నికలలో పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లిని ఎన్నికల్లో గెలవాలని కార్యకర్తలు ఆశీర్వదించారు.

నేడు రావిర్యాలలో ప్రచారం

తుక్కుగూడ: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాలలో సబితారెడ్డి రోడ్ షో నిర్వహిస్తారని బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్ తెలిపారు. రోడ్ షో అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేస్తామని పేర్కొన్నారు.

'గ్యారంటీ' గా అమలు చేస్తాం



షాబాద్: కేశవగూడ ప్రచారంలో పామెన భీంభరత్



మహాలింగపురంలో ఓటు అభ్యర్థిస్తున్న జ్యోతి

- చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్
- పలు గ్రామాల్లో ప్రచారం
- ఆరోపణలు బాధాకరం
- పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి

చేవెళ్ల: ఓడిపోతామనే భయంతో అధికార బీఆర్‌ఎస్ కాంగ్రెస్ అభ్యర్థిపై పలు కేసులు ఉన్నాయని ఆరోపణలు చేస్తూ ఎన్నికల ప్రచారం చేయడం విడ్డురంగా ఉందని చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలు, అంతా ఏవరి గ్రామంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బీఆర్‌ఎస్ ప్రభుత్వం గద్దెదిగటం ఖాయమన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ఏమి అభివృద్ధి పనులు చేశారో చెప్పి ఓట్లు అడగాలన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యపై కూడా కేసులు ఉన్నాయనే విషయాన్ని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు నమ్మకని చెప్పారు. కాని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని వారు విమర్శించారు. మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత, శ్రీకాంత్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, డీసీసీ నాయకులు ఆగిరెడ్డి, టేకుపల్లి శ్రీనివాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: గ్యారంటీ కార్డులను ఇస్తున్న నాయకులు

షాబాద్‌లో..

షాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేస్తామని చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ పేర్కొన్నారు. శుక్రవారం బొబ్బిలిగామ, ఊబగుంట, గొల్లూరుగూడ, కేశవగూడ, ముద్దెంగూడ, కుమ్మరిగూడ, షాబాద్, గోపిగడ్డ, మల్లారెడ్డిగూడ, సంకేపల్లిగూడ గ్రామాల్లో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్ రాంరెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు. సీపీఐ శ్రేణులు చురుకైన పాత్ర పోషించి కాంగ్రెస్ గెలుపునకు సహకరించాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తోందన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు రూ.500 గ్యాస్ సిలిండర్, ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణం, రైతుకు రైతుబంధు కింద ఎకరానికి ఏడాదికి రూ.16 వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు వంటి పథకాలను అమలు చేస్తామన్నారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలను మభ్యపెట్టి కాలం వెల్లదీసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి సాగునీరు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, మహిళ అధ్యక్షురాలు అశ్విని, షాబాద్, మద్దూరు సర్పంచ్‌లు సుబ్రమణ్వేశ్వరి, నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, జయమ్మ వెంకట్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య, పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారమని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్ సతీమణి జ్యోతి అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలంలోని మహాలింగపురం గ్రామంలో ముస్లిం ఓటర్లను కలిసి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల పార్టీ అని ఆమె పేర్కొన్నారు. పీసీసి కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, ప్రకాశ్‌గుప్తా పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించండి



మొయినాబాద్‌రూరల్: బీజేపీలో చేరిన ఆయా పార్టీల నాయకులు

- చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- అన్ని వర్గాలకు సముచిత న్యాయం
- ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- అభ్యర్థి కేఎస్ రత్నం

చేవెళ్ల: బీజేపీతోనే అన్ని వర్గాల ప్రజలకు సముచితమైన న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మండలంలో శుక్రవారం ఇబ్రహీంపల్లి, ఊరేళ్ల, దామరగిద్ద, మీర్జాగూడ, బస్తేపూర్, అంతారం, ధర్మసాగర్, గొల్లపల్లి, ఎన్కేపల్లి, ఈర్లపల్లి, గొల్లగూడ, కమ్మెట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ బీజేపీని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని, ఈ సారి తమ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధి బీఆర్‌ఎస్ పాలనలో పూర్తిగా కుంటుపడిందన్నారు. గొప్పలు చెప్పుకునే బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగారెడ్డి,



చేవెళ్ల: ప్రచారంలో మాట్లాడుతున్న కేఎస్ రత్నం

అత్తెల్లి అనంత్‌రెడ్డి, దేవుని శర్వలింగం, అశోక్, శ్రీనివాస్, అభిలాస్, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, సత్యం, క్రిష్టారెడ్డి, మహేందర్, మల్లేశ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: బీజేపీని గెలిపించాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కాశింబౌలి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. కాశింబౌలి గ్రామంలో బీఆర్‌ఎస్‌తోపాటు ఆయా పార్టీలలోని దాదాపు 40 మంది నాయకులు, యువకులు బీజేపీలో చేఆరు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలంలో యువకులు, నాయకులు, ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీని గెలిపించుకోవాలన్నారు. చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కేఎస్ రత్నం గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో సామ భూపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మాధవరెడ్డి, నర్సింహ్మరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రఘురామ్‌రెడ్డి, మాడి రాజేందర్‌రెడ్డి, తదితరులు చేరారు. ఈ ప్రచారంలో మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, రవీందర్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం సతీమణి ప్రమీల, కూతురు డాక్టర్ ప్రణీత అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల అభివృద్ధిని విస్మరించిన బీఆర్‌ఎస్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పాలనలో దేశానికి, రాష్ట్రానికి ఒరిగిందేమి లేదన్నారు. మండల అధ్యక్షుడు కిరణ్, క్యామ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, తదితరులు పాల్గొన్నారు.

వరుస చోరీలు..!

- రెచ్చిపోతున్న దొంగలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- నిఘా వైఫల్యం వల్లే సంఘటనలు



మొయినాబాద్: 'దొంగకు చెప్పే లాభం' అనే నానుడిని దొంగలు నిజం చేసి చూపిస్తున్నారు. డబ్బులు, బంగారు ఆభరణాలే కాకుండా వారికి కనిపించిన వస్తువులను కాజేస్తున్నారు. కొంత కాలంగా మొయినాబాద్ మండలంలో దొంగలు రెచ్చిపోతున్నారు. రాత్రి సమయంలో వ్యవసాయ పొలాలు, నిర్మానుష్య ప్రదేశాల్లోని ఇనుప వస్తువులు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుల్ వైర్లు, పైపులను సైతం కొట్టేస్తున్నారు. ఆలయాల్లో బంగారం, వెండి వస్తువులతో పాటు పలు హుండీల్లో నగదు, చిల్లర నాణాలను కూడా వదలడం లేదు. ఇటీవల వరుసగా చోరీలు చేస్తూ పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటూ వారికే సవాల్ విసురుతున్నారు. పోలీసుల నిఘా వైఫల్యం వల్లే దొంగల ఆగడాలు ఎక్కువయ్యాయని స్థానికులు, బాధితులు చెబుతున్నారు.

మొయినాబాద్ పరిసర ప్రాంతాల్లో..

మొయినాబాద్ పరిసర ప్రాంతాల్లో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి. నెల రోజుల క్రితం హిమాయత్‌నగర్ చౌరస్తా సమీపంలో రహదారి పక్కనే షాపుల పైకప్పు రేకులను కట్‌చేసి లోపలికి వెళ్లి తమకు కావాల్సిన వస్తువులతో పాటు బట్టలు అపహరించారు. ఇరవై రోజుల క్రితం కనక మామిడి, సురంగల్ గ్రామాల్లో వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులోని రాగితీగను ఎత్తుకెళ్లారు. బోరుమోటర్లలో ఉండే కేబుల్ వైర్లను సైతం కోసుకెళ్లారు. రెండు నెలల క్రితం అమీర్‌గూడ గ్రామ సమీపంలోని ఓ తోటలో 20కి పైగా బోరు పైపులు, ఇతర పైపులను ఎత్తుకెళ్లారు. పదిహేను రోజుల క్రితం పెద్ద మంగళారం రెవెన్యూలోని మినీస్టేడియం ఇనుప గేట్లను కట్ చేసుకుని తీసుకెళ్లారు. తాజాగా వారం రోజుల క్రితం భాస్కర ఆసుపత్రి ఎదురుగా గాయత్రి టెంపుల్‌లో దొంగలు వెండి వస్తువులు, హుండీ ఎత్తుకెళ్లారు.

గస్తీ వైఫల్యం...

మొయినాబాద్‌లో వరుస చోరీలు జరుగుతున్నా పోలీస్ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రాత్రి సమయంలో గస్తీ కాయాల్సిన పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించడంలేదని విమర్శలు వస్తున్నాయి. దీంతో దొంగతనం జరిగిందని బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే దాన్ని పట్టించుకోకుండా సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఫిర్యాదులు చేసినా ఇప్పటి వరకూ ఒక్క కేసుకూడా ఛేదించలేదని స్థానికులు, బాధితులు వాపోయారు.

నిఘా పెంచుతున్నాం..

ఇటీవలి కాలంలో చిన్న చిన్న చోరీలు జరిగిన మాట వాస్తవమే. ఈ పనిని చిల్లర దొంగలు చేస్తున్నట్లు తెలుస్తుంది. విచారణ చేపడుతున్నాం. పెట్రోలింగ్ నిర్వహిస్తూ నిఘా పెంచుతున్నాం. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం చేరవేయాలి. ఇలాంటి విషయంలో ప్రతిఒక్కరూ సహకరించాలి.

– ఏవీ రంగా, ఇన్‌స్పెక్టర్, మొయినాబాద్

అయ్యప్ప స్వాములకు అన్నదానం



పూజలో పాల్గొన్న స్వాములు

షాద్‌నగర్: పట్టణంలోని శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో శుక్రవారం బూర్గుల గ్రామానికి చెందిన లావణ్య, రవీందర్‌గౌడ్ దంపతులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు గోలెపు చంద్రశేఖర్, బసప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మంజుశ్రీ రాఘవేందర్, రేటికల్ నందీశ్వర్, భద్రప్ప, మల్లేశ్ యాదవ్, ఆర్ఎన్ రాజు, వెంకటేష్‌గౌడ్, కోటిలింగం, సంఘమేశ్, రాజీవ్, జంగయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

చౌడమ్మగుట్టలో..

చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో, స్నేహ మిత్ర బృందం వారి సహకారంతో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి పినబాక ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతూరి వెంకట్‌రావు, నక్కల వెంకటేశ్‌గౌడ్, మలినేని సాంబశివరాము, మాచారం అశోక్‌కుమార్, రమేశ్, బబ్లూ, బాల్‌రెడ్డి, రాజు, శంకర్, శేఖరప్ప, తదితరులు పాల్గొన్నారు.

కేఎల్లార్ గెలుపు ఖాయం



మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న పారిజాత, విజయలక్ష్మి

బడంగ్‌పేట్: హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్లార్)ను గెలిపించాలని ఆయన సతీమణి విజయలక్ష్మి అభ్యర్థించారు. బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్, వెంకటాపూర్, బాలాజీనగర్, గుర్రంగూడ, అల్మాస్‌గూడలో పీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగురింత పారిజాత దంపతులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మహేశ్వరంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని తెలిపారు.

జిల్లెలగూడలో ప్రచారం..

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడ వేంకటేశ్వరకాలనీ, న్యూ వేంకటేశ్వర కాలనీలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు సిద్దాల శ్రీశైలం గడప గడపకూ ప్రచారం చేశారు. కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నాయకులు శ్రీనివాస్, బొద్దు మల్లేశ్, మేకల ఈశ్వర్, ఐలయ్య, సుభాశ్‌గౌడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

తుక్కుగూడ: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని పీసీసీ సభ్యుడు జానకీరామ్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఆరు గ్యారంటీలను వివరిస్తూ.. హస్తం గుర్తుకు ఓటు వేసి కేఎల్లార్‌ను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం తథ్యం



అభ్యర్థి కాలె యాదయ్య తరుపున ప్రచారం చేస్తున్న కాలె జయమ్మ, మాలతి



చేవెళ్ల: పామెన గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పలు గ్రామాల్లో ప్రచారం

చేవెళ్ల: ఈ ఎన్నికల్లో పోటీచేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థుల కుటుంబ సభ్యులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య కోసం ఆయన సతీమణి కాలె జయమ్మ శుక్రవారం చేవెళ్ల మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మహిళలను కలిసి బొట్టు పెడుతూ బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆమె వెంట జెడ్పీటీసీ ఎం మాలతి, మాజీ ఎంపీపీ ఎం బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరు..

బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని మండల నాయకులు ఎం. రమణారెడ్డి, ఎం. బాల్‌రాజ్, పి ప్రభాకర్, పెంటారెడ్డి, రవీందర్, మోహన్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, మల్లారెడ్డి, తదితరులు ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య హ్యాట్రిక్ విజయం తథ్యమని మేడిపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు కామని వెంకటేశ్ అన్నారు. మేడిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కాలె యాదయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్, నాయకులు బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: ఎమ్మెల్యే యాదయ్య మూడో సారి విజయం సాధిస్తరని శంకర్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బి వెంకట్‌రాంరెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే పార్టీకి రక్షగా నిలిచి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. శంకర్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ సాత ప్రవీణ్‌కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు పాండురంగారెడ్డి, చెంగల్ బాలక్రిష్టారెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, పార్శి బాలక్రిష్ట, రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1

Declaration about Criminal Cases. (As per the Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536 of 2011 (Public interest foundation of ORS VS Union of India & ANR).

Name and Address of Candidate: Ande Babaiah S/o Ande Pedda Balaiah R/o H.No. 5-139, Keshampet Road, Shadnagar, Ranga Reddy Dist, Telangana State, Pin: 509216.

Name of Political Party : **Bharatiya Janatha Party**
Name of Election : **Legislative Assembly - 2023**
Name of the State : **Telangana**
Name of Constituency : **84 - Shadnagar**

I, Ande Babaiah a for the above Mentioned Election declare for Public information the following in details about my Criminal Antecedents.

Sl. No	(A) Pending Criminal Cases		(B) Details about cases of Conviction for Criminal Offences		
	Name of Court, Case no. & Status of the case(s)	Sections of the Acts concerned & brief Description of offence(s)	Name of the Court & date(s) of order(s)	Description of offence(s) & Punishment Imposed	Maximum Punishment Imposed
1.	Addl. JFCM, Shadnagar, STC4010/2021, F.I.R. No. 486/2021, Shadnagar P.S.	Sec.341, 188, IPC, 51(B)DMA & Wrongful restraining, disobedience on public servant, failure an officer to perform duty.	NIL	NIL	NIL

84 - Shadnagar Candidate
Sd/- **ANDE BABAIAH.**